

జల శోకం

- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- ఎండుతున్న చెరువులు, కుంటలు
- మార్చి నెలలోనే భారీగా తగ్గిన నీటి మట్టం
- జిల్లాలో ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి


లింగాపూర్ మండలంలో అడుగంటిన బావి

> ఈ ఏడాది వేసవి ప్రారంభం నుంచే ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీంతో జిల్లాలోని చెరువులు, కుంటల్లో నీరు అడుగంటి పోతోంది. మరోవైపు భూగర్భ జలమట్టం సైతం పడిపోతోంది. యాసంగిలో వేసిన పంటలు సైతం సాగునీరు లేక ఎండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చనుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఆసిఫాబాద్, ఏప్రిల్ 3: జిల్లాలో రోజురోజుకు భూగర్భ జల మట్టాలు అడుగంటుతున్నాయి. దీంతో అటు రైతులు ఇటు సామాన్య ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఒక పక్క నీరందక పంటలు ఎండుతుంటే మరొపక్క గుక్కెడు తాగునీటి కోసం జనం అగచాట్లు పడుతున్నారు. జిల్లాలో గతేడాది తో పోలిస్తే ఈ ఏడాది గణ నీయంగా భూగర్భ జలాలు అడుగంటాయి. ఎండలు ఉగ్రరూపం దాల్చుతుండడం 40 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో భూగర్భ జలాలు అధః పాతాళానికి పడిపోతున్నాయి. జిల్లాలో జనవరి నుంచి ఇప్పటి వరకు 1.27 మీటర్ల లోతుకు నీటి మట్టం తగ్గింది.

మార్చి నెల నుంచే..

గతేడాది సమృద్ధిగా వర్షాలు కురువలేదు. ఈసారి మార్చి నెల ఆరం భం నుంచే ఎండ లు మండిపోతున్నాయి. దీంతో జిల్లాలో ఎక్కడికక్క డ భూగర్భ జల మట్టం వేగంగా పడిపోయింది. ఎండ వేడిమి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే కొద్ది నీటి మట్టం అడుగంటుతోంది. ఏజెన్సీ గ్రామాల్లో బావులు, బోర్లలో నీరు ఇంకి పోతున్నాయి. జిల్లాలో గడిచిన 20 రోజుల నుంచి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి పోయాయి. జిల్లాలో నిత్యం 40 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణశాఖ జిల్లాను ఆరెంజ్ అలర్ట్ జోన్‌గా ప్రకటించింది.

ఏప్రిల్ చివరి వారం, మే మాసంలో మరింత ఎండలు మండిపోయే అవకాశాలు ఉన్నా యని వాతావరణశాఖ హెచ్చరించింది. దీనికి తోడు జిల్లాలోని వాగులు, ఒర్రెలనుంచి యథేచ్ఛగా ఇసుకను తోడేస్తుండడంతో ఏటా భూగర్భ జలాలు అడుగంటి పోయి ప్రమాద ఘంటికలు మోగిస్తు న్నాయి. రోజురోజుకు పడిపోతున్న భూగర్భ జలాలలో అటు రైతులు, ఇటు సామాన్య ప్రజలు తాగు, సాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోంది. ఏజెన్సీ మండలాల్లో కొన్నిచోట్ల ఇప్పటికే నీటి కటకట ఏర్పడింది. రాబోయే రోజుల్లో జిల్లాలో తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది.

పడిపోతున్న నీటి మట్టం..

జిల్లాలో రోజురోజుకు నీటి మట్టం పడిపోతోంది. ఏజెన్సీ మండలాల్లోని కొన్ని ప్రాంతాలలో బోర్లు, బావుల్లో నీరు అడుగంటుతోంది. జి ల్లాలో భూగర్భ జలాలను అంచనా వేసేందుకు అధికారులు 15 ప్రాం తాల్లో ఫీజో మీటర్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా భూగర్భ జలాలు, నీటి మట్టాలు పరిశీలిస్తారు. జనవరిలో జిల్లా సరాసరి నీటి మట్టం 7.11 మీటర్లుగా ఉంది. ఫిబ్రవరిలో 7.64 మీటర్లకు, మార్చిలో 8.38 మీటర్లకు నీటి మట్టం పడిపోయింది. జనవరి నుంచి మార్చి వరకు గమనిస్తే జిల్లాలో 1.27 మీటర్లలోతుకు నీటి మట్టం తగ్గిపోయింది. ఎండలు మరింత ముదిరితే నీటి మట్టం మరింత పడిపోనుందని చెబుతున్నారు.

సాగునీటికి అవస్థలు..

జిల్లాలోని ఆయా మండలాల్లోని బావులు, చెరువులు, చిన్నచిన్న కుంటలు ఎండిపోతున్నాయి. యాసంగి సీజన్‌లో చెరువులు, కుంటలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. చెరువుల కింద జిల్లాలో యాసంగి సీజన్‌లో 20 వేల ఎకరాల వరి సాగు చేశారు. కొన్ని చోట్ల వరి పంట పొట్ట దశకు రాగ నీరందక పంట ఎండి పోయే పరిస్థితులు కనిపిస్తు న్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో బావులు, బోర్లలో నీరు అడుగంటడంతో ఏజెన్సీ ప్రాంతవాసులు సమీప వాగులు, ఒర్రెల నుంచి తాగునీరు తెచ్చుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు.

పంటలు ఎండిపోతున్నాయి..

సోమశేఖర్, రైతు, పేకలగుండం, దహెగాం



ఆయకట్టు ద్వారా సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయి. ఎకరం భూమిలో వరిపంట సాగు చేశాను. ప్రాజెక్టులో నీరు అడుగంటడంతో చివరి పంట వరకు నీరు రావడం లేదు. దీంతో పంటలు పొట్ట దశలో ఎండిపోతున్నాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.


రెబ్బెన మండలంలో ఎండిపోయిన చెరువు

హత్య కేసులో నిందితుడికి జైలు శిక్ష

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 3: భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ తీర్పు ఇచ్చారు. కాగజ్‌నగర్ సబ్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ బాబాజీ తెలిపిన వివరాల ప్రకారం.. పెంచికలపేట పేట మండలం మురళీగూడ గ్రామానికి చెందిన కామెర శ్రీనివాస్ 2023 సంవత్సరంలో తన భార్య లక్ష్మి(43)ని హత్య చేసిన నేరంపై కేసు నమోదైంది. పీపీ జగన్‌మోహన్ రావు కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా నిందితుడికి జీవిత కాలం జైలు శిక్షతో పాటు రూ.2000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నిందితుడికి శిక్ష పడలా కృషి చేసిన సీఐ రాంబాబు, ఎస్సై కొమురయ్య, కోర్టు సిబ్బందని ఎస్పీ సురేష్‌కుమార్ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వాంకిడి, ఏప్రిల్ 3: వాంకిడి మండలం టోల్‌ప్లాజా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇందాని గ్రామానికి చెందిన జాడి శాంతాబాయి(65) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. జాడి శాంతబాయి శుభకార్యానికి బుద్దాజీతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వ్యాన్ ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు. శాంతాబాయి పరిస్థితి విషమించి మృతి చెందింది. మృతురాలి కుమారుడు రాజేశ్వర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేయాలి

ఆసిఫాబాద్, ఏప్రిల్ 3: పెండింగ్‌లో ఉన్న కల్యాణలక్ష్మి చెక్కులను అందజేయాలని డీఆర్‌వో లోకేశ్వర్‌కు బుధవారం డీవైఎఫ్ఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్తీక్, దినకర్ పాల్గొన్నారు.

బూరెపల్లిలో విషాదం

- ఏనుగు దాడిలో రైతు మృతి
- గ్రామస్థుల భయాందోళన
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన


సంఘటన స్థలంలో రోదిస్తున్న బంధువులు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 3: చింతలమానేపల్లి మండలంలోని బూరెపల్లిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. బూరెపల్లిలో బుధవారం ఓ ఏనుగు బీభత్సం సృష్టించింది. అటవీ ప్రాంతం నుంచి బూరెపల్లి గ్రామ శివారులోకి ప్రవేశించింది. అక్కడే ఉన్న మిర్చి తోటలోకి ఏనుగు వచ్చింది. ఆ సమయంలో అల్లూరి శంకర్(56) అనే రైతు అతడి భార్య సుగుణాబాయి మిర్చి ఏరుతున్నారు. ఏనుగును గమనించిన శంకర్ దాన్ని తరిమేందుకు యత్నించాడు. దీంతో ఏనుగు అతడిపై దాడి చేసింది. కింద పడిన శంకర్ వీపుపై ఏనుగు కాళ్లు పెట్టి తొక్కడంతో తీవ్రగాయాలైన శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. శంకర్‌కు ఇద్దరు భార్యలు, నలుగురు కూతుళ్లు ఉన్నారు. మిర్చి ఏరేందుకు వెళ్లిన శంకర్ విగత జీవిగా మారడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇటువంటి సంఘటన జరగడం జిల్లాలో ఇదే మొదటిదని, జిల్లాలో అసలు ఏనుగుల సంచారమే లేదని స్థానికులు అంటున్నారు. మహారాష్ట్ర నుంచి ఇది వచ్చిందని భావిస్తున్నారు.

● అధికారుల పరిశీలన..

సమాచారం మేరకు అటవీశాఖ, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ సాధిక్ పాషా తెలిపారు. అటవీశాఖ అధికారులు ఏనుగు ఏ మార్గంలో వచ్చిందో అన్న కోణంలో విచారణ చేపడుతున్నారు. ఏనుగు బూరెపల్లి, రణవెల్లి గ్రామాల శివారు మీదుగా బాలాజీ అనుకోడ, ఖర్జవెల్లి గ్రామ శివారు వైపు వెళ్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేలలోకి ఒక్కరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

చలి వేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 3: వేసవిలో దాహం తీర్చుకునేందుకు చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ అంజయ్య తెలిపారు. బుధవారం రాజీవ్‌గాంధీ చౌరస్తాలో బాల భారతి పాఠశాల 1996-97 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉందన్నారు. దాహార్తి తీర్చుకునేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బంక శివ, మదన్‌తో పాటు పూర్వ విద్యార్థులు కుమార్, మహేందర్, కళ్యాణ్, రఫీక్, రమేష్, బాలభారతి పాఠశాల ఛైర్మన్ వసీం, సెక్రటరీ నాగేశ్వర్ రావు, పీఈటీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సిర్పూర్(టి), ఏప్రిల్ 3: సిర్పూర్(టి) మండలం ఇటిక్యాల్ పహాడ్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సీఐ సాధిక్ పాషా, ఎస్సై రమేశ్‌లు తెలిపారు. పశువుల కాపర్లు అటవీ సమీపంలో ఓ చేను మృతదేహం ఉన్నట్లు గ్రామస్థులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతేదేహం కుళ్లి పోవడంతో పశువుల కాపర్లు ఇచ్చిన ఫిర్యాదు మేకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

సింగరేణి సమాచారం

ఎండల దృష్ట్యా పనివేళలు మార్చాలి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం

శ్రీరాంపూర్, ఏప్రిల్ 3: వేసవిని దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టు కార్మికుల పనివేళలు ఉయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఉండేలా చూడాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు డి బ్రహ్మానందం కోరారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో డివిజన్‌లోని కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ ప్రారంభంలోనే ఎండలు తీవ్రంగా ఉన్నాయని, దీనివల్ల కాంట్రాక్టు కార్మికులు సరియైన విధంగా పనిచేయలేకపోతున్నారన్నారు. పనివేళల గురించి ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు కార్మికులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందించాలని, చల్లని నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. అప్పారావు, రాంబాబు, సుధాకర్, శంకర్, రాము, ఎల్లయ్య, సమ్మయ్య, రాజేష్, సత్యక్క, కవిత, శిరీష, స్వప్న, మల్లేశ్వరీ, శారద పాల్గొన్నారు.

సీనియారిటీ ప్రకారం క్వార్టర్లు కేటాయించాలి

బెల్లంపల్లి, ఏప్రిల్ 3: బెల్లంపల్లి పట్టణంలోని స్టేషన్ రోడ్డులో గల సీ క్లాస్ క్వార్టర్లను సినీయారిటీ ప్రకారం కేటాయించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఏరియా ఆస్పత్రిలోని సీనియర్ స్టాఫ్ నర్సు ఇటీవల రిటైర్ అయ్యారని, ఈ డీ 19 క్వార్టర్‌ను తిరిగి కౌన్సెలింగ్‌లో పెట్టి సీనియారిటీ ప్రకారం అలాట్ మెంట్ చేయాలని సూచించారు. అనర్హులకు అప్పగించ వద్దని కోరారు.

కనీస వేతనాలు అమలు చేయాలి


మాట్లాడుతున్న ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్

శ్రీరాంపూర్, ఏప్రిల్ 3: కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్ అన్నారు. శ్రీరాంపూర్ సీహెచ్‌పీలో బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఐదేళ్లకోసారి సవరించాల్సిన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు 2012 నుంచి ఇంతవరకు పెంచలేదన్నారు. తమ యూనియన్ పోరాట ఫలితంగా 2021 జూన్‌లో జీఓ నంబర్ 22 వెలువడినప్పటికి దానిని గజిట్ చేయకపోవడంతో వేతనాల పెంపు అమలు కాలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జీఓ నెంబర్ 94 తీసుకువచ్చిందని, దానిని వెంటనే రద్దు చేసి, 22 జీఓను గజిట్ చేసి వేతనాలు అమలు చేయాలని కోరారు. ఎండ వేడిమితో కాంట్రాక్టు కార్మికులు ఇబ్బందులు పడుతున్నందున పనివేళలు మార్చాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బూర వీరేశం, ఉపాధ్యక్షులు రాచర్ల చంద్రమోహన్, ఖాతరాజు ప్రభాకర్, సహాయ కార్యదర్శి చారి, కోశాధికారి పల్లె సత్యనారాయణ, కోమల, తదితరులు పాలొన్నారు.

ఉద్యోగులకు రక్షణ, ఆరోగ్యం ప్రధానం

- కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య



మాట్లాడుతున్న కార్పొరేట్ జీఎం సేఫ్టీ గురువయ్య

మందమర్రిటౌన్, ఏప్రిల్ 3: బొగ్గు బావుల్లో పనిచేస్తున్న కార్మికులకు , ఉద్యోగులకు, అధికారులకు రక్షణ, ఆరోగ్యం ముఖ్యమని కార్పొరేట్ సేఫ్టీ జీఎం గురువయ్య అన్నారు. ఏరియాలోని ఎల్లందు క్లబ్‌లో బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల అధికారులతో రక్షణ, ఆరోగ్యం (ఎస్‌హెచ్‌ఎంఎస్ సిస్టం)పై బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. గనులకు వెళ్లే ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. యాజమాన్యం రక్షణ, ఆరోగ్యానికి సంబంధించి ప్రణాళికలతో ముందుకు వెళ్తుందన్నారు. గనులు, డిపార్టుమెంట్లలో ప్రమాదాలు జరగ కుండా రక్షణ చర్యలు చేపడుతుందని తెలిపారు. కార్మికుల ఆరోగ్యంకు సంబంధించి పీరియాడికల్ మెడికల్ టెస్టులు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపా రు. కార్యక్రమంలో మందమర్రి జీఎం మనోహర్, శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, బెల్లంపల్లి జీఎం రవి ప్రసాద్, అధికారులు రఘుకుమార్, విజయ్ కుమార్, శేషుబాబు, ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీజియన్ మహాసభను విజయవంతం చేయాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 3: గోదావరిఖనిలోని ప్రెస్‌క్లబ్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించే రీజియన్ మహాస భను విజయవంతం చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య కోరారు. బుధవారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం విలేకరుతో మాట్లాడారు. ప్రభుత్వాల తీరువల్ల సింగరేణి గనులు ప్రమాదంలోకి నెట్టివేయబడ్డాయ న్నారు. పలు సమస్యలపై చర్చించేం దుకు ఈ నెల 7న ఏర్పాటు చేసిన మహాసభకు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు అంబటి నాగయ్య, గురిజాల రవీందర్, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు టి శ్రీనివాస్ హాజరవుతారని 'సింగరేణి పరిరక్షణ-కార్మికుల హక్కులు' అనే అంశంపై చర్చ ఉంటుం దని తెలిపారు. సమావేశంలో మిట్టపల్లి కుమారస్వామి, సత్యనారాయణ, వెంగళ కనకయ్య, టి. జైపాల్‌సింగ్, గోళ్ల అంజన్న, బి. శ్రీధర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మైనింగ్ సిబ్బందిని బలిచేయడం సరికాదు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 3: శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పి 1 గనిలో గత నెల 24న జరిగిన ప్రమాదంలో ఓవర్‌మెన్‌ను సస్పెండ్ చేయడం సరికాదని ఐఎన్‌టీయూసి ఏరియా ఉపాధ్యక్షుడు జె.శంకర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనలో అధికారులను వదిలివేసి, ఎలాంటి విచారణ జరుపకుండానే మైనింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ సిబ్బందిని పనియంత్రాలు భావిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత కోసం వారిని ఇబ్బంది లకు, భయభ్రాంతులకు గురిచేయడం దారుణమని, యాజమాన్యం స్పందించి న్యాయం చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ సురేష్‌కుమార్



ఫోన్లు, సిమ్ కార్డులు అందజేస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, ఏప్రిల్ 3: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్‌లో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణ పొందిన వారియర్స్‌కు బుధవారం ఎస్పీ సురేష్‌కుమార్ ఫోన్లు, సిమ్‌కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలీసు స్టేషన్‌లో ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 17 మందిని నియమించామని చెప్పారు. సైబర్ వారియర్స్‌కు ప్రత్యేకంగా ఫోన్ నెంబరు ఉంటుందన్నారు. సైబర్ నేరాల బారిన పడితే 930కు కాల్ చేయాలని సూచించారు. ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, సైబర్ క్రైం డీఎస్పీ రమేశ్, సీఐ రాణా ప్రతాప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడిలో నగదు పట్టివేత


వాంకిడిలో పోలీసులు పట్టుకున్న నగదు

వాంకిడి, ఏప్రిల్ 3: వాంకిడి మండలంలోని టోల్‌ప్లాజా చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. 15,69,120 నగదును పట్టుకున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన 11 మంది కారులో మంచిర్యాలకు వెళ్తుండగా వారి నుంచి రూ. 15.69 లక్షలు పట్టుకున్నామన్నారు. సరైన ఆధారాలు లేని కారణంగా నగదును సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. తనిఖీల్లో ఎస్సైలు సాగర్, గంగన్న, ఏఎస్సై పోషెట్టి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

కేంద్ర బలగాల కవాతు


లింగాపూర్‌లో మాట్లాడుతున్న సీఐ అంజయ్య

లింగాపూర్, ఏప్రిల్ 3: మండలంలోని వంజారిగూడా, మామిడిపల్లి, పిక్లాతండా తదితర గ్రామాల్లో బుధవారం సీఐ అంజయ్య , లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. సీఐ మాట్లాడుతూ ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు భరోసా కలిగించేందుకే కవాతు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

లింగాపూర్, ఏప్రిల్ 3: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యకర్తలు, నాయకులు తన గెలుపు కోసం పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జాదవ్ లోకేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యూ): మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ప్రచారం నిర్వహించారు. సాయంత్రం మైనార్టీలు ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్‌నాయక్, సీనియర్ నాయకుడు భరత్ వాఘ్మారె తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ లోకసభ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మైనార్టీ నాయకుల కోరిక మేరకు ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ తదితరులు స్థానిక బిల్లాల్ మజీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యుబ్‌ఖాన్, మాజీ ఎంపీటీసీలు ఎండి రఫీయోద్దిన్, రాథోడ్ రమేశ్, పెందుర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

వాంకిడి, ఏప్రిల్ 3: వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డీఎఫ్ఓ నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ అన్నారు. బుధవారం మండలంలోని సర్కేపల్లి అడవుల్లో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన సాసర్ ప్లేట్లను ఎఫ్ఆర్వో అప్పలకొండతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట అధికారులు ల్సోణ్, తదితరులు ఉన్నారు.

ఉపాధిహామీ పనుల పరిశీలన

రెబ్బెన, ఏప్రిల్ 3: రెబ్బెన మండలం గోలేటి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం ఎంపీడీవో శంకరమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామప ంచాయతీ పరిధిలో జరుగుతున్న పనుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేశ్వర్ గౌడ్, సెక్రటరీ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలోని అచ్చెల్లి, చింతకుంట, చుచ్చుపల్లి గ్రామాల్లో ఉపా.హామీ పనులను బుధవారం ఎంపీడీవో సత్యనారాయణ సత్యనారాయణ పరిశీలించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని, కూలీల ఖాతాల్లో రూ.300 పడుతాయని తెలిపారు. ఆయన వెంట ఎంపీవో కృష్ణమూర్తి, కార్యదర్శి తదితరులు ఉన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

కాగజ్‌నగర్, ఏప్రిల్ 3: కాగజ్‌నగర్ సర్‌సిల్క్ ఏరియాలోని చిరు వ్యాపారులకు బుధవారం స్వర్ణఫౌండేషన్ ఆధ్వర్యంలో గొడుగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిల్లు వైస్ ప్రసిడెంట్ మిశ్రా, జీఎంలు గిరి, గిరిష్ రాయ్, మేనేజర్ రమేష్ రావు, తుమ్మ రమేష్, స్వర్ణమేనేజర్ రీనా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

రెబ్బెన, ఏప్రిల్ 3: రెబ్బెన మండలంలోని ఇందిరానగర్‌లో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందా రు. ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలకు చెందిన జి సాయికుమార్ ద్విచక్ర వాహనంపై ఆసిఫాబాద్ నుంచి మంచిర్యాలకు వెళ్తున్నాడు. ఆ సమయంలో ఇందిరానగర్ వద్ద నడుచుకుంటూ రోడ్డ దాటుతున్న గణపతి(28) అనే వ్యక్తిని బైక్ ఢీకొట్టింది. కిందపడిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వారిని మంచిర్యాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

SHATTERING RECORDS **నేడే** చూడండి
అట్లుంటది మనతోని




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.00,6.00,9.00	11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
11.00,2.30,6.00,9.00	11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి	గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
11.15,2.30,6.15,9.30	11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.30,1.30,4.30,7.30,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.30,6.00,9.30	11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా
11.00,2.30,6.00,9.15	11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి
11.15,2.15,6.15,9.15	11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి	10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్	7.15pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి · PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట · PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి · PVR ఆర్.కె. - బంజారాహిల్స్ · PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ · PVR గలేరియా - పంజాగుట్ట · PVR ఐకాన్ - హైటెక్‌సిటీ · PVR ప్రెస్టిజ్‌మాల్ - గచ్చిబౌలి · PVR అట్రియమ్ - గచ్చిబౌలి · PVR ఎస్2 నోవమ్ - మల్లాపూర్ · జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ · జిఎస్ఎమ్ - మదీనగూడ · నెక్లెస్ సత్య - కవాడిగూడ · అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ · మంజీరామాల్ - కూకట్‌పల్లి · పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి · మంత్రామాల్ - అత్తాపూర్ · డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ · ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ · ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం · ఏషియన్ రాధిక - కాప్రా · ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ · శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
సినిమాస్ - బాలానగర్ · సినిమాస్ - చందానగర్ · లక్ష్మీనరసింహ - మియాపూర్ · రాఘవేంద్ర - మల్కాజిగిరి · జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి · ముక్తా ఎ2 - అమీర్‌పేట · ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి · తివోలి - సికింద్రాబాద్ · విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ · శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ · షా షహెన్‌షా - చింతల్ · లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ · ముక్తా ఎ2 - మౌలాలి

ఎస్2 - వరంగల్	అలంకార్ 70 - సూర్యపేట్	అశ్విని ఎ/సి - తొర్రూర్	వెంకటేశ్వర - మంచిర్యాల
తిరందాజ్ - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	భువనేశ్వరి ఎ/సి - విజా	రంగ 70ఎంఎం - వనపర్తి
వేణు - నిజామాబాద్	తిరుమల ఎ/సి - గజ్వేల్	శ్రీనివాస 70 - నర్సాపూర్	పరమేశ్వరి - కొత్తగూడెం
తిరుమల - మహబూబ్‌నగర్	బృందావన్ 70 - ఆర్మూర్	భవాని 70 - కొత్తకోట	వెంకటరమణ - జడ్చర్ల
PVN సినిమా - నల్గొండ	నేషనల్ ఎ/సి - కల్వకుర్తి	న్యూఅశోక - గోదావరిఖని	

NTR CINEMAS - 90301 61717

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

AMB ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్	7.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ · PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట · PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి · PVR ఆర్.కె. - బంజారాహిల్స్ · PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ · PVR గలేరియా - పంజాగుట్ట · PVR ఐకాన్ - హైటెక్‌సిటీ · PVR సినిమాస్ - ఎర్రమంజిల్ · PVR సినిమాస్ - ముషీరాబాద్
ఎం.పి మాల్ - కాచిగూడ · జిఎస్ఎమ్ - మదీనగూడ · నెక్లెస్ సత్య - కవాడిగూడ · అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ · మంజీరామాల్ - కూకట్‌పల్లి · పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి · మంత్రామాల్ - అత్తాపూర్ · డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ · ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినిమాస్ - బాలానగర్ · సినిమాస్ - చందానగర్ · లక్ష్మీనరసింహ - మియాపూర్ · రాఘవేంద్ర - మల్కాజిగిరి · జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి · ముక్తా ఎ2 - అమీర్‌పేట · ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి · తివోలి - సికింద్రాబాద్ · విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

నటరాజ్ - నిజామాబాద్	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	అలంకార్ 70ఎంఎం - సూర్యపేట్
గీతా - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	విష్ణురాం సినిమాస్ - కోదాడ
వేణు - నిజామాబాద్	దర్శన్ 70ఎంఎం - కామారెడ్డి	మరియు మీ అభిమాన థియేటర్లలో

SBK FILMS - 9849761038/9652052424

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | శాశ్వరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
PVR పివిఆర్ - ముషీరాబాద్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
PVR ప్రెస్టిజ్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00

PVR ఎస్2 - వరంగల్	SVC గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	PVR జెఆర్ మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - తాండూర్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	PVR వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట్	విష్ణురూప - కొత్తగూడెం

GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm	మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 6.00pm	11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm	పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm	మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm	సంధ్యా - శాలిబండ 7.55pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.55pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
PVR పివిఆర్ - ముషీరాబాద్ 7.55pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.20pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.35pm

PVR ఎస్2 - వరంగల్ · ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం · తిరుమల 70 - కరీంనగర్ · తిరుమల డీలక్స్ - ఆదిలాబాద్ · PVR వేణు - నిజామాబాద్ · విజయ 70 - నిజామాబాద్ · PVN సినిమా - నల్గొండ · తిరుమల - మహబూబ్‌నగర్ · PVR సినిమాస్ - ఆర్మూర్ · దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి · శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట · శ్రీనివాస 70ఎంఎం - జనగామ · రాఘవేంద్ర 70 - మెదక్ · విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ · లక్ష్మి 70ఎంఎం - తాండూర్ · మురళి డీలక్స్ - హుజూరాబాద్ · ఆశ్వపూర్ణ - హుజూరాబాద్ · భద్రాద్రి 70 - భువనగిరి · న్యూఅశోక - గోదావరిఖని · తిరుమల 70 - గజ్వేల్ · మహేశ్వరి - జహీరాబాద్ · వెంకటేశ్వర - మంచిర్యాల · అలంకార్ 70 - సూర్యపేట · మహేశ్వరి - నారాయణపేట · స్వర్ణ కమలం - జనగాం

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట · PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి · PVR ఆర్.కె. - బంజారాహిల్స్ · PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ · PVR గలేరియా - పంజాగుట్ట · PVR ఐకాన్ - హైటెక్‌సిటీ
PVR ప్రెస్టిజ్ మాల్ - గచ్చిబౌలి · PVR అట్రియమ్ - గచ్చిబౌలి · PVR ఎస్2 నోవమ్ - మల్లాపూర్ · మంజీరామాల్ - కూకట్‌పల్లి · పి.సి.పి.ఎల్ - మల్కాజిగిరి · మంత్రామాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ · INOX ఎం.పి మాల్ - కాచిగూడ · INOX జిఎస్ఎమ్ - మదీనగూడ · INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ · INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ · ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం · సినీ ప్లానెట్ - కొంపల్లి · ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ · ఏషియన్ రాధిక - కాప్రా · ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
సినిమాస్ - బాలానగర్ · సినిమాస్ - చందానగర్ · లక్ష్మీనరసింహ - మియాపూర్ · రాఘవేంద్ర - మల్కాజిగిరి · జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
తివోలి - సికింద్రాబాద్ · విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ · శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ · షా షహెన్‌షా - చింతల్ · లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP
మరియు మీ అభిమాన థియేటర్లలో

తాళం వేసిఉన్న ఇంట్లో చోరీ

నెన్నెల, ఏప్రిల్ 3 : జెండావెంకటాపూర్ గ్రామానికి చెందిన ఏస్కూరి కృష్ణవేణి ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి మంచిర్యాల ఆసుపత్రికి వెళ్లారు. ఉదయం తిరిగి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉంది. మూడు తులాల బంగారు నగలు, పది తులాల వెండి, రూ.20 వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, ఎస్సై ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్‌టీం ఫింగర్ ప్రింట్లు, ఆధారాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నగదు పట్టివేత

దండేపల్లి, ఏప్రిల్ 3: గూడెం చెక్‌పోస్టు, తాళ్లపేట తనిఖీ కేంద్రం వద్ద మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు తీసుకెళుతున్న ఇద్దరు వ్యక్తుల నుంచి రూ. 1,53,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై స్వరూపరాజ్ పేర్కొన్నారు. తాళ్ళపేట తనిఖీ కేంద్రం వద్ద మహారాష్ట్ర నాందేడ్ నుంచి మంచిర్యాలకు వస్తున్న వాహనంలో ప్రయాణిస్తున్న మహ్మద్ షకీల్ రూ. 90వేలు, గూడెం తనిఖీ కేంద్రం వద్ద కరీంనగర్ నుంచి మహారాష్ట్రకు వెళుతున్న వాహనంలో ప్రయాణిస్తున్న రాహుల్ వద్ద రూ.63,800 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. సరైన పత్రాలు లేకపోవడంతో నగదును ఎఫ్ఎస్‌టీ టీంకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక సీజ్

జైపూర్, ఏప్రిల్ 3 : రామారావుపేట గ్రామ శివారులో అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన 25 ట్రాక్టర్‌ల ఇసుక కుప్పలను బుధవారం సీజ్ చేసినట్లు తహసీల్దార్ వనజారెడ్డి పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక, మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఐ తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోండి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 3: శ్రీరాంపూర్‌లోని సుభాష్‌నగర్‌లో ఓ వ్యక్తి రోడ్డు వైపు ఉన్న ఖాళీ స్థలాన్ని కబ్జా చేశాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు అధికారులను కోరారు. వారు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. 36 ఏళ్లుగా ఉన్న జెండా గద్దెను గత నెల 30న రాత్రి తొలగించి అక్రమంగా నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలని సుభాష్‌నగర్‌వాసులు సోగల రామయ్య, మామిడాల రవీందర్, మారుపాక సదానందం, కొలిపాక కనుకయ్య, గుర్రం లక్ష్మణ్ కోరారు.

ప్రమాదకరంగా యూటర్న్

డివైడర్ పైకి దూసుకెళ్లిన మినీవ్యాన్



అంబేడ్కర్ కాలనీ వద్ద డివైడర్ పైకి దూసుకెళ్ళిన వ్యాన్



అంబేద్కర్ కాలనీ వద్ద యూటర్న్

నస్పూర్, ఏప్రిల్ 3: నస్పూర్-శ్రీరాంపూర్ మధ్య గల జాతీయ రహదారి-63పై అంబేద్కర్ కాలనీ సమీపంలో గల యూటర్న్ ప్రమాదకరంగా మారింది. అంబేద్కర్ కాలనీ సమీపంలో ఉన్న యూటర్న్ వద్ద ద్విచక్ర వాహనదారులు ఇష్టానుసారంగా రోడ్డు దాటుతున్నారు. రోడ్డు విస్తరణ కావడంతో మంచిర్యాల వైపు నుంచి వచ్చే వాహనాలు వేగంగా వస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులను తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పుతున్నాయి. బుధవారం ఉదయం సీసీసీ కార్నర్ వైపు వస్తున్న మినీ వ్యాన్ డివైడర్‌పైకి దూసుకెళ్ళింది. ద్విచక్ర వాహనం యూటర్న్‌కు ప్రయత్నించగా దానిని తప్పించే యత్నంలో అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్ళిందని స్థానికులు తెలిపారు. మధ్యలో ఉన్న యూటర్న్‌లను మూసివేసి చౌరస్తాల వద్దనే రోడ్డు దాటే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎస్సై రవికుమార్‌ను సంప్రదించగా వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు జరుగకుండా సూచికలు, నియంత్రణ దిమ్మెలను ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్డు నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని, మరో నెల రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. రోడ్డు పూర్తికాగానే ప్రమాద సూచికలను ఏర్పాటు చేస్తామన్నారు.





శుభకార్యాలకు కోడ్ కష్టాలు



- సామగ్రి కొనుగోలుకు తప్పని ఇక్కట్లు
- నగదు తీసుకువెళితే స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

కోటపల్లి, ఏప్రిల్ 3: ఎన్నికల కోడ్ శుభకార్యాలకు ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. ఈ నెల 27 వరకు వివాహ ముహూర్తాలు అధికంగా ఉన్నాయి. పలు ప్రాంతాల నుంచి ప్రజలు దుస్తులు, వస్తువులు కొనుగోళ్లకు పట్టణాలకు నగదుతో వెళితే పోలీసులు పట్టుకోవడం తలనొప్పిగా మారింది. పెళ్లిళ్ల సీజన్ కావడంతో కోట్లలో వ్యాపారం జరుగుతుంది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో నగదు లావాదేవీలకు కష్టకాలం వచ్చింది. వస్తువుల కొనుగోలుతో పాటు ఫంక్షన్‌హాళ్ల బుకింగ్, బంగారం, వస్త్రాల కొనుగోలుకు తిప్పలు తప్పడం లేదు. పెళ్లి సామగ్రిని సమకూర్చుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. మండలంలోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద మహారాష్ట్రలోని అంకీసా గ్రామానికి చెందిన ధర్మయ్య కూతురు వివాహానికి దుస్తులు కొనేందుకు వధూవరుల కుటుంబాలతో వాహనంలో వెళ్తూ నగదుతో దొరికి పోయాడు.

అతని వద్ద ఉన్న రూ. 1.82 లక్షల నగదును ఎస్ఎస్‌టీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివాహం నిమిత్తం సామగ్రి కొనుగోలుకు వెళ్తున్నామని చెప్పినప్పటికీ లాభం లేకుండా పోయింది. నగదుకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో అధికారులు సీజ్ చేశారు. ఇలాంటి ఘటనలు నిత్యం జిల్లాలో ఏదో ఒక మూలన జరుగుతూనే ఉన్నాయి.

నగదు స్వీకరణకే మొగ్గు...

ఎన్నికల సంఘం డబ్బు రవాణాకు పరిమితి విధించింది. రూ. 50 వేల నగదుకు మించి వెంట తీసుకువెళితే పోలీసులు తనిఖీలు చేసి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేస్తున్నారు. దీంతో వధూవరుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇతర శుభకార్యాలు చేసే వారు సామగ్రి కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకు వస్తే వాటికి ఆధారాలు చూపించాల్సి వస్తుంది.

బంగారం, ఇతర సామాగ్రి కొనాలంటే చేతిలో లక్షల రూపాయలు ఉండాల్సిందే. మరో వైపు ఆన్‌లైన్ చెల్లింపులపై ఐటీ ఆంక్షలు కొనసాగుతుండడంతో ఎక్కువ మంది వ్యాపారులు నేరుగా నగదు స్వీకరణకే మొగ్గు చూపుతున్నారు. ఫంక్షన్ హాళ్ల నిర్వహకులు, కేటరింగ్ సంస్థలు, హోటళ్లు తదితర ఆన్‌లైన్ చెల్లింపులు స్వీకరించడానికి ఆసక్తి చూపడం లేదు. కోడ్ పుణ్యమాని నగదుతో బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదని శుభకార్యాలు చేసే వారు వాపోతున్నారు.

అధిక ఉష్ణోగ్రత నమోదు

మంచిర్యాల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లాలో ఆదివారం గరిష్టంగా 42.5 డిగ్రీలు, కనిష్టంగా 41.2 డిగ్రీలు నమోదయ్యాయి. కాసిపేట మండలం కొండాపూర్‌లో 42.5 డిగ్రీలు, భీమిని మండలంలో 42.5, భీమారం మండలంలో 42.4, కాసిపేట మండలం దేవులవాడలో 42.4, జన్నారం మండలం కవ్వాల్ అభయారణ్యంలో 42.2, జన్నారంలో 41.9, నెన్నెలలో 41.6, కన్నెపల్లి మండలం జన్కాపూర్‌లో 41.5, పాత మంచిర్యాలలో 41.2, కన్నెపల్లిలో 41.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి విజయానికి కృషి

కన్నెపల్లి, ఏప్రిల్ 3: పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయానికి కృషి చేస్తామని నేతకాని సంఘం నాయకులు తాళ్లపల్లి రాజలింగు, గోమాస దాగయ్యలు అన్నారు. బుధవారం కన్నెపల్లిలో వారు మాట్లాడుతూ నేతకాని కులస్తులకు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోందన్నారు. నాయకులు రాజన్న, రాజలింగు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి పని కల్పించాలి



ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న ఎంపీడీవో

భీమారం, ఏప్రిల్ 3: మండలంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఉపాధిహామీలో వంద రోజులు పనులను కల్పించాలని ఎంపీడీవో రాథోడ్ రాధ పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీపై సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి కూలీ వేతనం రూ.300లకు పెరిగిందని, వారికి కొలతల ప్రకారం పనులు కల్పించాలన్నారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. ఎంపీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం

బెల్లంపల్లి, ఏప్రిల్ 3 : కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత సమయంలో రెవెన్యూ అధికారులు అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోజుల నుంచి రెవెన్యూ శాఖ అధికారులు ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల శిక్షణ తరగతుల్లో పాల్గొంటుండడంతో దరఖాస్తులు చేసుకున్న వారు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయానికి కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కార్యాలయానికి వచ్చారు. తహసీల్దార్ లేకపోవడంతో కార్యాలయంలో ఉన్న సిబ్బందిని అడగగా వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ పూర్తి

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 3: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మూడు శాసనసభ నియోజకవర్గాలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్, ఎన్నికల అధికారి బదావత్‌సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు రాహుల్, మోతిలాల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాలకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయించామని, ఈవీఎం వీవీ ప్యాట్‌లు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను నియోజకవర్గాలకు తరలించి స్ట్రాంగ్‌రూంలో భద్రపర్చామన్నారు. ఈ నెల 18న నోటిఫికేషన్, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. ఆర్డీవో రాములు, చెన్నూరు రిటర్నింగ్ అధికారి చంద్రకళ, అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నియంత్రణకు చర్యలు

జిల్లాలో తాగునీటి ఎద్దడి నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోంటున్నామని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేందుకు అదనపు కలెక్టర్ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటికి తాగు నీరందించాలన్నారు. ఎండలో తిరగవద్దని సూచించారు. ఉపాధి పనుల వద్ద కూలీలకు నీడ, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. డీపీవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి సుబ్బారాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ పీఏసీఎస్ చైర్మన్

జన్నారం, ఏప్రిల్ 3 : పొనకల్ మాజీ పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాల్త రాజమౌళి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుగుణ విజయం కోసం కృషి చేస్తానని రాజమౌళి తెలిపారు.

ఆసిఫాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నరేందర్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 3 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బుధవారం ఆసిఫాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్‌ను నియమించారు. ఈ సందర్భంగా నరేందర్ కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

హన్మాన్ దీక్షలు స్వీకరణ



దండేపల్లి, ఏప్రిల్ 3: గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలోని అంజనేయస్వామి మందిరంలో బుధవారం హనుమాన్ భక్తులు మాలధారణ స్వీకరించారు. ఈనెల 23న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు దీక్షలు చేపట్టారు. భక్తులు హనుమాన్ చాలీసా పఠనం చేశారు. అనంతరం సత్యనారాయణ స్వామి, అయ్యప్ప, సాయి బాబా, పంచముఖి ఆంజనేయస్వామిలను దర్శించుకొన్నారు.

వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభం

జైపూర్, ఏప్రిల్ 3 : ఇందారంలో పది వయోజన విద్యా కేంద్రాలను రీరైట్ లైఫ్ అనే సంస్థ సహకారంతో లివ్ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సంస్థ ప్రెసిడెంట్ కాసిపేట స్వామిదాస్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామన్నారు. వయోజన విద్యా కేంద్రాలకు బ్లాక్ బోర్డు, పలకలు, పుస్తకాలు, ఎల్‌ఈడీ బల్బులు పంపిణీ చేశామన్నారు. సంస్థ సభ్యులు లింగయ్య, జాన్, శీల, చిప్పకుర్తి సుధాకర్, నర్సయ్య, మహేష్, శకుంతల పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

లక్షెట్టిపేటరూరల్, ఏప్రిల్ 3 : లక్షెట్టిపేట పట్టణంలోని ఎస్ఆర్ఆర్ గార్డెన్ ఎదుట గల బ్రిక్స్‌లో పనిచేసే ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఇర్ఫాన్‌ఖాన్ (25) అనే కూలీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మూడు నెలల క్రితం ఇక్కడ పనిచేసేందుకు వచ్చాడు. ఇక్కడ పని చేయడం ఇష్టం లేకపోవడం, మద్యానికి బానిసై అప్పులు చేశాడు. పని చేసుకుంటే అప్పులు తీరుతాయని మిత్రులు చెప్పినా వినకుండా అప్పుల బాధ్యతో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి బావమరిది వశిక్‌ఖాన్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని యువకుడి మృతి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 3 : మందమర్రి రైల్వే స్టేషన్ సమీపంలోని రైలు పట్టాల వద్ద బుధవారం తీవ్ర గాయాలతో గుర్తు తెలియని యువకుడు పడిఉన్నాడు. రైల్వే పోలీసులు 108 అంబులెన్స్‌లో మంచిర్యాలలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు బ్లూ వైట్ కలర్ టీషర్టు ధరించి ఉన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసు సంపత్ తెలిపారు. మృతుడిని గుర్తిస్తే 8712658596, 8328512176 కు ఫోన్ చేయాలన్నారు.

మాజీ సర్పంచు తండ్రి మృతి

భీమారం, ఏప్రిల్ 3: పోలంపల్లి మాజీ సర్పంచు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దర్శనాల రమేష్ తండ్రి దర్శనాల రాజయ్య బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ రాజయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి పాడెమోసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు ఎల్లయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కాసిపేట, ఏప్రిల్ 3 : ఈ నెల 7వ తేదీన మోడల్ స్కూల్‌లో ప్రవేశం పొందే విద్యార్థులకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులకు ఉదయం 10 గంటలకు నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. హాల్‌టికెట్‌లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గంట ముందుగానే పాఠశాలకు చేరుకోవాలని సూచించారు.

గుంతల రోడ్డు

- రాకపోకలకు వాహనదారుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు



గుంతల మయంగా మారిన రోడ్డు

చింతలమానేపల్లి, ఏప్రిల్ 3: మండలంలోని కర్జవెల్లి నుంచి గూడెం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ రహదారి గుండా నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. తెలంగాణ నుంచి మహారాష్ట్రకు, మహారాష్ట్ర నుంచి తెలంగాణకు వాహనాలు అధిక సంఖ్యలో వెళ్తాయి. భారీ నుంచి అతి భారీ వాహనాలు ప్రయాణించడం మూలంగా రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. సుమారు మూడేళ్లుగా ఇదే పరిస్థితి నెలకొనడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకొని రోడ్డును బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

శివాజీకి ఘన నివాళి

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 3: శివాజీమహారాజ్ జయంతిని బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జైరాం శివాజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం నాయకులు గోపాల్, మారుతి, తిరుపతి, ప్రశాంత్, సంతోష్, శంకర్, సాయి, మనోహర్, మహేష్, నాగన్న, శేకర్, అంబదాస్, తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలో శివాజీమహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో శంకర్, నానయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

నగదు తీసుకెళ్తున్నారా..ఆధారాలు చూపాల్సిందే..

వాంకిడి, ఏప్రిల్ 3: పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద డబ్బు పట్టుబడుతున్నాయి. దీని ప్రకారం ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలు కూడా ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలి. లేకపోతే చిక్కుల్లో పడతారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ను ఎక్కువగా రైతులు, వ్యాపారులు, సామాన్యులకు సంబంధించిన డబ్బులే పట్టుపడ్డాయి. తర్వాత వాటిని తిరిగి ఇచ్చినప్పటికి చాలా రోజుల సమయం పట్టింది. ఈనేపథ్యంలో రూ. 50వేల కంటే ఎక్కువగా నగదు తరలింపు సమయంలో ఆధారాలు లేని పక్షంలో తనిఖీలో పట్టుబడితే సీజ్ చేస్తున్నారు. సామాన్యులు డబ్బు తీసుకెళ్లా లంటే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం రూ. 50 వేల లోపు తీసుకెళితే ఇబ్బంది ఉండదు. అంతకంటే ఎక్కువ మొత్తం తీసుకెళ్తూ సరైన పత్రాలు చూపించకపోతే మాత్రం చిక్కులు తప్పవు.

● **తగిన పత్రాలు ఉండాలి**

- వైద్య పరమైన ఖర్చులకు నగదు తీసుకొని వెళ్తుంటే ఆసుపత్రికి సంబంధించిన పూర్తి వివరాలు, వైద్యఖర్చులకు సంబంధించిన బిల్లులు ఉండాలి. తనిఖీల సమయంలో వానిటి చూపించాలి.
- వ్యాపార లావాదేవీలు చేసే సమయంలో డబ్బులు రవాణా చేస్తే వాటికి సంబందించిన రసీదు ఉండాలి. అది చట్టబద్ధ వ్యాపారమై ఉండాలి. అన్ని పన్నులు కట్టిన వ్యాపారులు అని నిర్ధారణ అయితే వివరాలు తీసుకొని పంపిస్తారు.
- భూముల క్రయవిక్రయాలు జరిగిన సమయంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేటప్పుడు పెద్ద మొత్తంలో డబ్బులు లావాదేవీలు జరుగుతాయి. తనిఖీల సమయంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఒప్పంద పత్రాలు చూపితే వదిలేస్తారు. అ డబ్బులకు ఆదాయ పన్ను చెల్లించి ఉండాలి.
- కుటుంబంలో వివాహం, ఇతరత్రా వేడుకలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళుతుంటే తగిన ఆధారాలు చూపాలి.
- ఎక్కువ మొత్తంలో ఉంటే ... రైతుల, వ్యాపారులు, పండగలకు వస్తువుల కొనుగోళ్ల పెళ్లిలు చేసే వారు అవసరం మేరకు డబ్బులతో రవాణా చేయాలి. పోలపీసులు తనిఖీలు చేసిన సమయంలో పట్టుబడితే వారి వద్ద ఉన్న డబ్బులకు సంబంధించిన పత్రాలను చూపించాలి. వాటికి ఆధారాలు లేకపోతే ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తారు అక్కడి నుండి డబ్బు తీసుకోవాల్సి ఉంటుంది. అందుకోసం ఆదాయపు పన్నుశాఖ అడిగిన పత్రాలు సమర్పించాలి. లేదంటే ఆదాయపు పన్ను లెక్క ప్రకారం 20 నుంచి 30 శాతం వరకు మినహాయించుకొని డబ్బులు ఇస్తారు.
- రైతులు డబ్బులు తీసుకొని వెళ్లిన సమయంలో పంట విక్రయించిన దుకాణం పేరు, రసీదు, ఎంత మొత్తం వచ్చింది పూర్తి వివరాలు వెల్లడించాలి.
- పండుగల కోసం వస్తువులు కొనుగోలు చేసే వారు మాత్రం డబ్బుకు సంబంధించిన వివరాలు అంటె వేతనం నుంచి వచ్చాయా..? లేదా కుంటుబ పెద్దలు ఇచ్చారా..? ఏదైన బ్యాంక్ నుండి నగదు డ్రా చేశారా..? ఎక్కడైనా అప్పు తీసుకున్నారా..? అనే విషయాలను వెల్లడించి అందుకు సంబందించిన పత్రాలను చూపాలి. నగదు వెంట తీసుకెళ్లేటప్పుడు ఒకటికి రెండు సార్లు ఆలోచించి ఆధారాలు వెంట పెట్టుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

'రోడ్డు పనులపై పట్టింపు కరువు'

రెబ్బెన, ఏప్రిల్ 3: రెబ్బెన మండలం రాంపూర్ గ్రామ బీటీ రోడ్డు పనులపై అధికారులకు పట్టింపు కరువైందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీటీ రోడ్డు పనులు పూర్తికాక పోవటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులుస్పందించి పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్‌బస్తీలో పోలీసుల కార్డన్‌సెర్చ్



మాట్లాడుతున్న డీఎస్పీ కరుణాకర్

కాగజ్‌నగర్, ఏప్రిల్ 3: కాగజ్‌నగర్ సర్దార్‌బస్తీలో బుధవారం డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన కూడా సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా అనుమతి లేని వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమంలో సీఐ శంకరయ్య, ఎస్సైలు అంజయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నజ్రూల్‌నగర్‌లో ఫ్లాగ్‌మార్చ్

కాగజ్‌నగర్, ఏప్రిల్ 3: కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్‌లో ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని బుధవారం డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అంతా సహకరించాలని కోరారు కార్యక్రమంలో రూరల్ సీఐ రాంబాబు, ఈసుగాం ఎస్సై రామన్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన బీజేపీ నాయకులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 3: సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు నానమ్మ అండాలమ్మ మృతి చెందడంతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి గెడెం నగేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా అండాలమ్మ చిత్రపటానికి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, స్థానిక నాయులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల ధర్నా విరమణ

కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 3: కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో పెండింగ్ వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న సమ్మె బుధవారం విరమించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు మాట్లాడుతూ తమకు పెండింగ్ జీతాల చెల్లించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షహీన్ సుల్తానా, మాజీ మున్సిపల్ దస్తగీర్ మాట్లాడుతూ సమస్యను పరిష్కరిస్తామన్నారు. దీంతో ధర్నాను విరమించారు. అనంతరం ఒక నెల వేతనం చెల్లించారు.



అనుమతి లేని వెంచర్‌లో హద్దురాళ్లు తొలగింపు

నస్పూర్, ఏప్రిల్ 3: మున్సిపాలిటీ పరిధిలోని సంఘ మల్లయ్యపల్లెలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్‌లో బుధవారం డీటీఎఫ్ బృందం అధికారులు హద్దురాళ్లను ఎక్స్‌కావేటర్‌తో తొలగించారు. అనుమతులు లేకుండా వెంచర్లు పెట్టితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తహసీల్దార్ శ్రీనివాస్, కమిషనర్ చిట్యాల సతీష్, ఆర్ఐ మాంతయ్యలతో పాటు మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రంజాన్ వేళలు
ఇఫ్తార్ | 6:32
గురువారం
సహర్ | 4:44
శుక్రవారం

తప్పుడు ఆరోపణలు మానుకోవాలి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దివాకర్‌రావు

ఏసీసీ, ఏప్రిల్ 3: ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు తనపై చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రేంసాగర్‌రావు తాను భూమి అమ్మితే రూ.30 కోట్లు వచ్చాయని, శామీర్‌పేటలో విల్లా కొన్నా నని నిరాధార ఆరోపణలు చేశాడన్నారు. తాను ఎక్కడ భూమి అమ్మానో, ఎక్కడ విల్లా కొన్నానో చూపించాలన్నారు. అంతర్గాంలో అత్తగారి నుంచి తనకు భూమి సంక్రమించిన మాట వాస్తవమేనని, దానికి గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మా ణానికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. గోదావరిపై తాను మంజూరు చేయించిన బ్రిడ్జి 12 మీటర్ల వెడల్పు ఉంటుందని, ఇరువైపులా అప్రోచ్ రోడ్ల కూడా ఉంటాయని, ప్రేంసాగర్‌రావు కావాలని సింగిల్ లైన్ బ్రిడ్జి అని దుష్ప్రచారం చేస్తున్నాడన్నారు. తన హయాంలో అనేక పనులకు నిధులు మంజూరయ్యాయని, వాటి ఫలితం ఇప్పుడు కనిపిస్తుందన్నారు. తాను, మున్సిపల్ మాజీ చైర్మన్ అంతర్గాంలో 30 ఎకరాలు కొన్నామని అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి పనికి రాకుండా మారిందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, గోదావరిపై బ్రిడ్జి నిర్మాణం, పట్టణంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిపై ప్రజాభిప్రాయ సేకరణ చేసి మెజార్టీ ప్రజలు ఎలా కోరితే అలా ముందుకు వెళ్లాలన్నారు. మంచిర్యాల అభివృద్ధిని వ్యతిరేకించే వ్యక్తిగా ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని, తనపై చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. అంకం నరేష్, తోట తిరుపతి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి



తాండూర్, ఏప్రిల్ 3: వేసవిలో నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పర్యటించారు. ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం నర్సరీని పర్యవేక్షించారు. మొక్కలకు రోజు రెండు సార్లు నీరు పోయాలన్నారు. అధికారు లు విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దని, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అడిషనల్ పీడీ దత్తరాం, ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి తపాస్‌కుమార్‌లు ఉన్నారు.

గడువు ముగిసినా
లక్ష్యం చేరలే..



- ఆస్తిపన్ను వసూళ్లలో మున్సిపాలిటీలు వెనుకంజ
- జిల్లాలో రూ. 37.88 కోట్లు డిమాండ్
- 60 శాతానికే పరిమితమైన కలెక్షన్
- డిమాండ్ నోటీసులు జారీ చేయడంలో నిర్లక్ష్యం

మంచిర్యాల, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా ఆస్తి పన్ను వసూళ్లలో అన్ని మున్సిపాలిటీలు వెనుకంజలో ఉన్నాయి. మార్చి 31తో ఆస్తి పన్ను వసూలుకు తుది గడువు ముగిసినా ఏడు మున్సిపాలిటీలలో 60 శాతం మించి వసూలు కాకపోవడం గమనార్హం. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను వసూలు చేసేందుకు మార్చి 31 వరకు తుది గడువు విధించారు. ఆస్తిపన్ను వసూళ్లలో అధికారులు శ్రద్ధ కనబరచకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

లక్ష్యం రూ.37.88 కోట్లు...

జిల్లాలోని మంచిర్యాల, లక్సెట్టిపేట, నస్పూర్, క్యాతన్‌పల్లి, మందమర్రి, బెల్లంపల్లి, చెన్నూరు మున్సిపాలిటీల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తిపన్నుల వసూళ్ల లక్ష్యం మొత్తం రూ.37 కోట్ల 88 లక్షలు. మార్చి 31వ తేదీ వరకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో వసూలైన ఆస్తి పన్ను రూ.24 కోట్ల 14 లక్షలు మాత్రమే. లక్ష్యంలో కేవలం 54.45 శాతం పన్నులు వసూలు అయ్యాయి. మిగతా రూ.13 కోట్ల 74 లక్షల వసూలు కావలసి ఉంది. జిల్లా వ్యాప్తంగా లక్సెట్టిపేట మున్సిపాలిటీలో గరిష్టంగా 91.44 శాతం పన్నులు వసూలు కాగా మందమర్రి మున్సిపాలిటీలో అతి తక్కువగా 53.20 శాతం పన్నులు వసూల య్యాయి. మొత్తంగా ఏడు మున్సిపాలిటీలలో 40 శాతం మేర ఆస్తి పన్నులు బకాయిలో ఉన్నాయి.

మున్సిపాలిటీల వారీగా లక్ష్యం

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం ఇలా ఉంది. బెల్లంపల్లి మున్సిపాలిటీలో మొత్తం రూ.4 కోట్ల 64 లక్షలు కాగా రూ.2 కోట్ల 36 లక్షలు వసూలైంది. రూ.2 కోట్ల 28 లక్షల వసూలు కావల్సి ఉంది. ఇక్కడ వసూలైన ఆస్తి పన్ను 91.44 శాతం.

- మందమర్రి మున్సిపాలిటీలో వార్షిక లక్ష్యం రూ.2 కోట్ల 89 లక్షలకుగాను రూ.1 కోటి 54 లక్షల వసూలు కాగా మరో రూ.1 కోటి 54 లక్షల పెండింగ్‌లో ఉంది. ఇక్కడ వసూలైన ఆస్తి పన్ను 53.20 శాతం.
- క్యాతనపల్లి మున్సిపాలిటీలో లక్ష్యం రూ.4 కోట్ల 15 లక్షలకు గాను రూ.3కోట్ల 33 లక్షలు వసూలు కాగా మరో రూ.82 లక్షలు వసూలు కావలసి ఉంది. ఇక్కడ వసూలైన ఆస్తి పన్ను 80.17శాతం.
- మంచిర్యాల మున్సిపాలిటీలో లక్ష్యం రూ.17 కోట్ల 31 లక్షలకుగాను రూ.11 కోట్ల 41 లక్షలు వసూలు కాగా మరో రూ.5.9 కోట్లు పెండింగ్‌లో ఉంది. ఇక్కడ 65.93 శాతం పన్ను వసూలైంది.
- నస్పూర్ మున్సిపాలిటీలో రూ.4 కోట్ల 98 లక్షలు వసూలు లక్ష్యం కాగా రూ.2 కోట్ల 82 లక్షలు వసూలు కాగా మరో రూ.2 కోట్ల 82 లక్షల బకాయిలు ఉన్నాయి. ఇక్కడ 56.52 శాతం పన్ను వసూలైంది.
- చెన్నూరు మున్సిపాలిటీలో రూ.2 కోట్ల 52 లక్షలు లక్ష్యం కాగా రూ. 1కోటి 41 లక్షలు వసూలైంది. మరో రూ.1 కోటి 11 లక్షలు బకాయిలు ఉండగా 55.94 శాతం వసూళ్లు నమోదయ్యాయి.
- లక్సెట్టిపేట మున్సిపాలిటీలో రూ.1 కోటి 39 లక్షల లక్ష్యానికిగాను రూ.1 కోటి 27 లక్షలు వసూలు కాగా మరో రూ.12 లక్షల పెండింగ్‌లో ఉంది. ఇక్కడ 91.44 శాతం ఆస్తి పన్ను వసూలు నమోదైంది.

డిమాండ్ నోటీసులు ఇవ్వడంలో నిర్లక్ష్యం

జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను వసూలు కాకపోవడానికి ప్రధాన కారణం ప్రజలకు అవగాహన కల్పించకపోవడమేనని తెలుస్తోంది. గతంలో మున్సిపాలిటీల్లో వినియోగదారులకు ముందస్తుగా డిమాండ్ నోటీసులు జారీ చేసేవారు. ఆటోల ద్వారా పన్ను చెల్లించాలని ప్రచారం చేపట్టేవారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆస్తులు స్వాధీన పరుచుకుంటామని హెచ్చరించే వారు. దీనికి భిన్నంగా నాలుగైదు సంవత్సరాలుగా ఆ విధానానికి మున్సిపాలిటీలు స్వస్తి పలి కాయి. డిమాండ్‌లు నోటీసులు జారీ చేయకపోగా, కనీసం ఆటోల ద్వారా కూడా ప్రచారం నిర్వహించడం లేదు. వినియోగదారుల సెల్ ఫోన్లకు సంక్షిప్త సమాచారం అందిస్తున్నట్లు అధికారులు చెబుతున్నా అది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. మున్సిపాలిటీలో సెల్‌ఫోన్ నంబరు అనుసంధానం చేసి ఉన్న వాటికే సమాచారం వస్తున్నట్లు తెలుస్తోంది. సెల్‌ఫోన్ సమాచారం చదువుకున్న వారే గమనించే అవకాశాలు ఉండగా, నిరక్షరాసులు మెసేజ్‌లు పరిశీలించేందుకు ఆస్కారం ఉండదు. అలాంటి సందర్భాల్లో ఆస్తి పన్ను చెల్లింపులపై వారికి సమాచారం ఉండే అవకాశం లేదు.

సమాచార లోపం కారణంగా ప్రజలు పన్నులు చెల్లించడంలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీల పరిధిలో పన్ను వసూలు కోసం జూనియర్ అసిస్టెంట్లు, ఐకేపీ ఆర్పీలకు బాధ్యతలు అప్పగించారు. వారు వినియోగదారులకు ఫోన్‌చేసి ఆస్తి పన్ను చెల్లించాలని కోరుతున్నా ఎంత చెల్లించాల్సి ఉందనే సమాచారం అందడం లేదు. దీంతో కొన్నేళ్ళుగా ఆస్తి పన్ను బకాయిలు పెరిగిపోతున్నాయి.

90 శాతం వడ్డీ మాఫీ ఆఫర్

2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీ ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. ఆఫర్ కింద గత నెల 31వ తేదీలోపు పాత బకాయిలతోపాటు ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను చెల్లించేవారికి పన్ను మొత్తంలో 90 శాతం వడ్డీ మాఫీ ఆఫర్ ప్రకటించినా పన్ను వసూళ్ల లక్ష్యం మేరకు జరగలేదు.

ఐదు శాతం రాయితీ

బెల్లంపల్లి, ఏప్రిల్ 3 : ఇంటి పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ లభిస్తోందని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30లోగా రాయితీ ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గొంతెండుతోంది..


గోదావరి నీటి పథకంలో నిర్మించిన వాటర్ ట్యాంకు

- బెల్లంపల్లి మున్సిపాలిటీలో తాగునీటి కటకట
- 13 ఏండ్లుగా గోదావరి నీటి కోసం ప్రజల ఎదురుచూపులు
- అర్ధాంతరంగా నిలిచిన ఎల్లంపల్లి-బెల్లంపల్లి నీటి పథకం
- రూ. 18 కోట్ల ప్రజాధనం నీళ్లపాలు
- నీటి కోసం ప్రజల ఇబ్బందులు


నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్

బెల్లంపల్లి, ఏప్రిల్ 3 : దశాబ్దాల కాలంగా గోదావరి నీటి కోసం కళ్లు కాయలు కాచేలా బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఎదురుచూస్తూనే ఉన్నారు. ఈసారి ఎండలు ఫిబ్రవరి నెలలోనే మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 13 ఏండ్ల క్రితం పట్టణ ప్రజల కోసం గోదావరి నీటి పథకాన్ని ప్రారంభించినప్పటికీ అర్ధాంతరంగానే నిలిచిపోవడంతో దశాబ్దాల కల కలగానే మిగిలింది. కొన్ని నెలలుగా అడ ప్రాజెక్టు నుంచి బెల్లంపల్లి పట్టణ ప్రజలకు మంచినీటిని అం దిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో నీరు సరఫరా కావడం లేదు. దీంతో పట్టణ ప్రజలు తాగునీటి కోసం కళ్లు కాయలు కాచేలా చూడాల్సిన దుస్థితి ఏర్పడింది.

గోదావరి నీటి కోసం ఎదురు చూపులు

బెల్లంపల్లి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం 2011లో గోదావరి నీటి పథకాన్ని ప్రతిపాదించారు. ఇందుకు అప్పటి ప్రభుత్వం రూ. 18 కోట్లతో ఎల్లంపల్లి నుంచి బెల్లంపల్లికి గోదావరి తాగునీటి పథకాన్ని చేపట్టింది. ఇందుకు సంబంధించి మెగా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ కంపెనీ టెండరు దక్కించుకుంది. పట్టణంలోని రైల్వేస్టేషన్ ముందు ఓవర్ హెడ్ ట్యాంకు, ఫిల్టర్‌బెడ్ నిర్మించారు. 2014లో పనులు పూర్తయ్యాయి. ట్రయల్ రన్ సమయంలో ఎల్లంపల్లి నుంచి మందమర్రి మధ్య చాలా చోట్ల పైపులైన్ లీకేజీలు ఏర్పడ్డాయి. అనంతరం మరమ్మతు చేసినప్పటికీ పూర్తిస్థాయిలో విజయవంతం కాకపోవడంతో ఫిల్టర్ బెడ్‌కు నీటి సరఫరా జరగలేదు. ఈ క్రమంలో రైల్వే స్టేషన్ ఎదుట నిర్మించిన ఫిల్టర్‌బెడ్, పంపు హౌజ్‌లో వర్షా కాలంలో మునిగిపోతున్నాయి. దీంతో రూ.18 కోట్ల ప్రజాధనాన్ని నీళ్లపాలు చేసినట్లు అయ్యింది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గోదావరి నీటి పథకాన్ని పట్టిం చుకోలేదు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకువచ్చింది. మున్సిపాలిటీలో రూ.31 కోట్లతో మిషన్ భగీరథ పనులను మూడేండ్ల క్రితం పూర్తి చేశారు. నీటి కోసం మూడు వాటర్ హెడ్ ట్యాంకులతోపాటు అంతర్గత పైపులైన్‌లు ఏర్పాటు చేశారు. కొముర౦భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడ ప్రాజెక్టు ద్వారా బెల్లంపల్లి పట్టణ ప్రజలకు మంచి నీరును అందిస్తున్నారు. అడ ప్రాజెక్టు నుంచి రోజు నీటి సరఫరా కావడం లేదు. 4, 5 రోజులకు ఒక సారి నీరు వస్తుండడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. గోదావరిని నీటిని బెల్లంపల్లి పట్టణ ప్రజలకు అందించాలని, ఇందుకోసం ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నీటిని కొనుగోలు చేస్తున్నాం: పద్మ, బెల్లంపల్లి

మా వార్డులో మూడు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో తాగునీటి అవసరాలకు మినరల్ వాటర్ క్యాన్‌లను కొనుగోలు చేయాల్సి వస్తుంది. అప్పుడప్పుడు మంచి నీరు కలుషితమై వస్తుంది. మంచినీళ్లు ఎప్పుడు వస్తాయో తెలియకపోవడంతో పంపుల వద్ద వేచి చూడాల్సి వస్తుంది. ఎన్నో ఏండ్లుగా గోదావరి నీటిని అందిస్తామని నాయకులు హామీలు ఇస్తున్నప్పటికి నేటికి నెరవేర్చలేదు. పట్టణ ప్రజలందరికి గోదావరి నీరు అందించాలి.

మూడు, నాలుగు రోజులకోసారి తాగునీరు వస్తుంది : లింగమ్మ, బెల్లంపల్లి



మా వార్డులో మూడు, నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు వస్తుంది. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఎక్కడో ఉన్న అడ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీరు మంచిగా ఉండడం లేదు. దీంతో నీటిని కొంటున్నాం. గోదావరి నీరు వచ్చే విధంగా చూడాలి.



పిచ్చిమొక్కలతో నిండిపోయిన పంపుహౌస్, వర్షాకాలంలో నీట మునిగిన ఎల్లంపల్లి - బెల్లంపల్లి ఫిల్టర్‌బెడ్‌లు, పంప్‌హౌస్‌లు

రామకృష్ణాపూర్ పట్టణ బీజేపీ కమిటీ


నియామక పత్రం అందజేస్తున్న పట్టణ అధ్యక్షుడు

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 3: రామకృష్ణాపూర్ పట్టణ బీజేపీ కమిటీని జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్ నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా కట్ట ఈశ్వరచారి, మాసు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా వైద్య శ్రీనివాస్, ముద్దసాని శ్రీనివాస్, వీరమల్ల రాజయ్య, కార్యదర్శులుగా జీడి ప్రభాకర్, పాకాల ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడిగా కున్సోత్ సంతోష్‌రాం, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా బంగారి ప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా పాకాల శ్రీలత, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా గజ్జల వెంకన్నలను నియమించారు. పోషం, బంగారు వేణుగోపాల్, దండు రాజేందర్, వేముల సరస్వతి పాల్గొన్నారు.

మేము సైతం సేవలు స్ఫూర్తిదాయకం


చలివేంద్రం ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్

మందమర్రి టౌన్, ఏప్రిల్ 3: మేము సైతం స్వచ్ఛంద సంస్థ సేవలు స్ఫూర్తిదాయకమని జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి ఓదెలు తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం, అల్పాహార కేంద్రాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. తాగు నీటితోపాటు రోజు ఏదో ఒక అల్పాహారం అందజేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అధ్యక్షుడు బూబత్తుల శ్రీనివాస్, నాయకులు దుర్గం నరేష్, గుడ్ల రమేష్, నల్లాల శ్రావణ్, సంస్థ సభ్యులు ఎర్ర రాజు, శ్రీనాథ్, చంద్రకాంత్, బోరిగం వెంకటేష్, కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

మందమర్రిరూరల్, ఏప్రిల్ 3 : వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈవో గణపతి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని, పని స్థలాల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్, సూపరింటెండెంట్ బాలకిషన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

7న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ఏసీసీ, ఏప్రిల్ 3: తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రజనీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్ష ఉదయం, 7 నుంచి 10వ తరగతి ప్రవేశాల పరీక్ష మధ్యాహ్నం ఉంటుందని తెలిపారు. హాల్‌టికెట్‌లను ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

అచల చిట్‌ఫండ్‌పై వైండింగ్ ఉత్తర్వులు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 3: జిల్లాలోని అచల చిట్ ఫండ్ ప్రైవేటు లిమిటెడ్, మంచిర్యాల శాఖపై అందిన ఫిర్యాదులపై చిట్‌ఫండ్‌పై వైండింగ్ ఉత్తర్వులు జారీ చేశామని ఆదిలాబాద్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర్వులు జారీ చేసి గెజిట్ నంబర్ 17/2023 ప్రచురించడం జరిగిందన్నారు.

మాదిగలకు టికెట్లు కేటాయించకపోవడం అన్యాయం


రాస్తారోకో చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులను తొలగిస్తున్న పోలీసులు

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 3: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం అన్యాయమని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ పేర్కొన్నారు. మాదిగలకు సీట్లు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు రాస్తారోకోను విరమింపజేశారు. అనంతరం తాళ్లతో ఉరి వేసుకుంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సీఎం పదవిని కాపాడుకోవడానికి మాలలకు సరెండర్ అయి మాదిగలను అణచివేస్తున్నారన్నారు. వర్గీకరణను అడ్డుకుంటున్న మాల కులానికి చెందిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాటలు వింటూ తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాల్లో ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు కాంగ్రెస్ పార్టీ రెండు పార్లమెంట్ సీట్లు కేటాయించాలని, లేనిపక్షంలో మాదిగలందరం కలిసి కాంగ్రెస్ పార్టీని వీడి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీ వైపు నిలబడతామన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేయాలని చూస్తే కేసీ ఆర్‌కే పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందన్నారు. పట్టణ ఇన్‌చార్జి చిప్పకుర్తి మల్లేష్, జిల్లా ఇన్‌చార్జి సతీష్, నాయకులు సారంగం, రాజలింగు, రాజేష్, రామ్, శివకుమార్, శేఖర్, సత్యనారాయణ, రాజ్‌కు మార్, కిరణ్, కుమార్, పాల్గొన్నారు.

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం


దండేపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి

దండేపల్లి, ఏప్రిల్ 3: ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంతోపాటు తాళ్ళపేట, ముత్యంపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరవెల్లి రఘునాథ్, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. దండేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటేనే దేశంలో పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అంతా అవినీతిమయంగా కొనసాగిందన్నారు. ప్రజలు మూడోసారి మోదీ పాలన కోరుకుంటున్నారన్నారు. బీఎస్ రాములు, మల్లికార్జున్, రాజయ్య, సురేందర్, శ్రీనివాస్, గురువయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

హోటల్‌లో ప్రచారం

పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఓ హోటల్‌లో వడలు వేస్తూ ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం తాళ్ళపేట వారసంతలో కూరగాయలు విక్రయించే వారి వద్దకు వెళ్లి బీజేపీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ పూజలు



హాజీపూర్, ఏప్రిల్ 3: గుడిపేటలోని గోవింద క్షేత్రంలో బిల్ల రాజ్యలక్ష్మీమల్లయ్య దంపతుల కుమారుల ద్వారా నిర్మిస్తున్న ఉప ఆలయంలో భూవరాహ సహిత గోవిందరాజస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బుధవారం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి అర్చన, పుష్పాభిషేకం పూజలు నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రత్యేక పూజలు చేశారు. గుడిపేట 13వ బెటాలియన్ కమాండెంట్ జమీల్ బాషా, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఇల్లు అమ్మబడును.
మంచిర్యాల సిసిసి కార్నర్ ఆదిత్యస్కూల్ దగ్గర, విద్యానగర్‌లో జి+1 ఆర్.సి.సి బిల్డింగ్ అమ్మబడును.
సంప్ర : 98495 78536
AJK-185855

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314
క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147